



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేత బాలకృష్ణ సహా 10 మంది మృతి

## గరియాబండ్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు...

## మృతుల్లో బాలకృష్ణ ఉన్నట్లు ప్రకటించిన పోలీసులు

## ఆయనపై మొత్తం రూ.2 కోట్ల రివార్డు

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబండ్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో మొత్తం 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు గురువారం పోలీసులు ప్రకటించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి మోడెం బాలకృష్ణ (60) ఉన్నట్లు ఓ అధికారి చెప్పారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండకు చెందిన బాలకృష్ణ అలియాస్ మనోజ్ అలియాస్ బాలన్న, అలియాస్ రామచందర్, అలియాస్ భాస్కర్‌పై మొత్తం రూ. 2 కోట్ల రివార్డు ఉన్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హర్షం వ్యక్తం చేశారు. వచ్చే మార్చి 31లోగా నక్సలైట్ల ఏరివేత పూర్తి కావడం ఖాయమని పేర్కొన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. యాంటీ నక్సలైట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు కూంబింగ్ చేపడుతుండగా ఎన్‌కౌంటర్ జరిగినట్లు రాయిపూర్ రేంజ్ ఐజీపీ అమ్రేశ్ మిశ్రా తెలిపారు. ఛత్తీస్‌గఢ్ పోలీస్‌కు చెందిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్, జిల్లా పోలీసు విభాగానికి చెందిన 'ఈ%-%30', సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కోబ్రా దళాలు ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయని ఆయన చెప్పారు. సీనియర్ నేతలతో పాటు మొత్తం 10 మంది నక్సలైట్లు మృతి చెందారని, పూర్తి వివరాలు అందాల్సి ఉందని అన్నారు. బాలకృష్ణ మృతితో ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు విషాదంలో మునిగిపోయారు.

**హైదరాబాద్‌లో చదువుతూ ఉద్యమ బాట**

మోడెం వెంకటయ్య, మల్లమ్మ దంపతులకు బాలకృష్ణ



జన్మించారు. వెంకటయ్యకు పోస్టుమ్యాన్ ఉద్యోగం రావడంతో హైదరాబాద్‌లోని చోర్‌ఘాట్ ఏరియాకు సుమారు 50 ఏళ్ల కిందటే మకాం మార్చారు. బాలకృష్ణకు ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. 1983లో

(మిగతా 2వ పేజీలో)



## పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పూర్తికి

# సంపూర్ణ సహకారం

**రైలు-రోడ్డు-పర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేసేలా ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలి**

**ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు వరకు అలైన్‌మెంట్ తయారు చేశాం**

**ట్రిపుల్ ఆర్ చుట్టూరా 362 కిలోమీటర్ల మేర రింగ్‌రైల్ నిర్మాణం చేపట్టాలి**

**రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: ప్రయాణికులకు వేగవంతమైన, రైలు-రోడ్డు-పర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేసేలా రైల్వే ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను కోరారు. రాష్ట్రంలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలకు

(మిగతా 2వ పేజీలో)



# అంగట్లో గ్రూప్-1 పోస్టులు

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్-1 పరీక్ష మళ్లీ నిర్వహించాలి**

**మంత్రుల వసూళ్లపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టాలి**

హైదరాబాద్: కాంగ్రెస్ మంత్రులు గ్రూప్-1 పోస్టులను అంగట్లో పెట్టి అమ్ముకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో మంత్రులు, సీఎం కార్యాలయంపై వస్తున్న ఆరోపణలను నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడి, తమ విలువైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని వెచ్చించి పోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని గురువారం ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్-1 పరీక్షను అక్రమాలకు తావులేకుండా తాజా నోటిఫికేషన్ వేసి మళ్లీ నిర్వహించాలన్నారు. పరీక్షల్లో జరిగిన అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు అమ్ముకున్న దొంగలెవరో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో పాటు

(మిగతా 2వ పేజీలో)



## రాజ్యాంగానికి కాపలాదారులం

గవర్నర్లు విధులు నిర్వర్తించడంలో విఫలమైతే మేము చూస్తూ కూర్చోవాలా?

ప్రశ్నించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం

రాష్ట్రపతి రిఫరెన్స్‌పై తీర్పు రిజర్వ్



## బీఆర్ఎస్‌లో ఉన్నాం..

యూటర్న్ తీసుకున్న

తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేలు

## రాష్ట్రానికి పాలనా పక్షవాతం

దాదాపు 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

హైడ్రా కూల్చివేతలు.. సాధించిన ఫలితాలపై శ్వేతపత్రం ప్రకటించాలి

మీట్ ది ప్రెస్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



# దంచికొట్టిన వాన

## రాష్ట్రంలో పలుప్రాంతాల్లో భారీ వర్షం

## మెదక్‌లో అత్యధికంగా 17.6 సెం.మీ వర్షపాతం

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్



హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు దంచికొట్టాయి. హైదరాబాద్‌తోపాటు మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ జిల్లాల్లో భారీగా వర్షం కురిసింది. మెదక్‌లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏకధాటిగా 3 గంటలపాటు కుండపోత వాన కురిసింది. దీంతో మెదక్ పట్టణం అతలాకుతలమైంది. జిల్లా కేంద్రంలో అత్యధికంగా 17.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రోడ్లన్నీ చెరువులను తలపించగా, పట్టణంలోని పలువురి ఇళ్లలోకి నీరు చేరింది. పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణం వర్షపు నీటితో నిండిపోవడంతో విద్యా ర్థులు అవస్థలు పడ్డారు. మెదక్ మండలంలోని పలు గ్రామాల్లో 13 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు

(మిగతా 2వ పేజీలో)




# బిల్లులు వస్తున్నాయా?

**ఇందిరమ్మ లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి పొంగులేటి**

**ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్ ప్రారంభం**

**టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5991**

హైదరాబాద్: 'హలో... నేను గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మాట్లాడుతున్నా. మీకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు వచ్చిందా.. దానికి సంబంధించిన బిల్లులు వస్తున్నాయా.. ఇంటి శ్లాబ్ ఎక్కడి వరకు వచ్చింది..అధికారులు మీకు సహకరిస్తున్నారా' అంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడారు. గురువారం

(మిగతా 2వ పేజీలో)

## మారిషస్‌కు రూ.6,004 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ

**భారత ప్రభుత్వం ప్రకటన**

**ఇరుదేశాల ప్రధానులు మోదీ, నవీన్ చంద్ర భేటీ**

**ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ ఏడు ఒప్పందాలపై సంతకాలు**



వారణాసి: మారిషస్‌కు 680 మిలియన్ డాలర్ల(రూ. 6,004 కోట్లు) ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్‌గూలామ్ గురువారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో సమావేశమయ్యారు. భారత్- మారిషస్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా

(మిగతా 2వ పేజీలో)

# పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణ సహకారం



సంబంధించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవతోపాటు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షించారు. వివరాలు సీఎం మాటల్లోనే.... పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది. అవసరమైన నిధులను సమకూర్చటంతోపాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్లు ఉండాలి. దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. దానికి అనుగుణంగా రైల్వేలైన్ ఏర్పాటు చేయాలి. రైల్వే విభాగ పరిశీలనలో ఉన్న అన్‌లైన్‌మెంట్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్‌మెంట్‌ను పరిశీలించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి. హైవే వెంట రైలుమార్గం ఉండాలి, హైవేకు ఇరువైపులా కిలోమీటరన్నర దూరం వరకు ఇండ్రస్టియల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయి. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలి. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతోపాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలి. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలి. వికారాబాద్–కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలి. గద్వాల%–%డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా పనులు చేపట్టాలి. వరంగల్‌లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలి. భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలి. కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తోపాటు వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలి'అని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.

**ఆర్ఆర్ఆర్ చుట్టూరా రీజనల్ రింగ్ రైల్**

హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైల్వే అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేస్తే.. హైదరాబాద్ మహానగర భవిష్యత్ స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండ్రస్టియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వేలైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రెటరీ వికాస్‌రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థికశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో గ్రూప్-1 పోస్టులు

ఆ పార్టీ నేతల కాసుల కక్కుర్తి వల్లే గ్రూప్–1 పరీక్షలో అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్నారు. ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానాలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని, కేవలం మాటలతో కాకుండా చేతల్లో చూపించి యువత ఆశలను నెరవేర్చాలని కేటీఆర్ సూచించారు.

**కేటీఆర్‌కు 'గ్రీన్ లీడర్‌షిప్'అవార్డు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. సుస్థిర పాలన, పర్యావరణ పరిరక్షణలో చేసిన కృషికిగాను ప్రతిష్టాత్మకమైన 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఆయన ఎంపికయ్యారు. ఈ నెల చివరిలో అమెరికాలోని న్యూయార్క్‌లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో జరగనున్న 9వ ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డు ప్రదానోత్సవం జరగనుంది.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం: హరీశ్‌రావు

హైదరాబాద్: గ్రూప్–1 పరీక్షను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీతో పాటు ఇతర ప్రాంతాల్లో ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రూప్–1 పరీక్షను మళ్లీ నిర్వహించాలని అన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షలను సక్రమంగా నిర్వహించలేక విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోంది. డైవర్షన్ రాజకీయాలతో గ్రూప్–1 పరీక్షలో అవినీతి, అవకతవకలను కప్పిపుచ్చాలనే ప్రభుత్వ ఆటలు సాగవు. గ్రూప్–1 పరీక్షలో జరిగిన అక్రమాలపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టాలి. ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను రెచ్చగొట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్థతను ఒప్పుకొని క్షమాపణ చెప్పాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆకాంక్షలను నీరుగార్చి, వారి భవిష్యత్తుతో ఆటలాడుతోందని ఆయన విమర్శించారు.

**గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి**

చిక్కడపల్లి (హైదరాబాద్): గ్రూప్–1 పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగబాలు డిమాండ్ చేశారు. గురువారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం ముందు గ్రూప్–1 పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులతో కలసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. దీంతో నిరసనలో పాల్గొన్న వారిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టుచేసి అబిడ్స్, ముషీరాబాద్ పోలీసుస్టేషన్లకు తరలించారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ గ్రూప్–1 పరీక్షల్లో జరిగిన అవకతవకలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలుగు మీడియం విద్యార్థులకు పేపర్ వాల్యుయేషన్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు చేయాలని, తప్పుచేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తుంగబాలు మాట్లాడుతూ గ్రూప్–1 పరీక్షను నిర్వహించడంలో విఫలమైనందున, నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రానికి పాలనా పక్షవాతం

**దాదాపు 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం**

**హైడ్రా కూల్చివేతలు.. సాధించిన ఫలితాలపై శ్వేతపత్రం ప్రకటించాలి**

**మీట్ ది ప్రెస్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు**



హైదరాబాద్: రాష్ట్రాన్ని పరిపాలనా పక్షవాతం (అడ్మినిస్ట్రేటివ్ పెరాలిసిస్) పట్టి పీడిస్తోందని బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. దాదాపు 22 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రూరల్..అర్బన్ సెక్టార్లలోనే కాదు.. అన్ని సెక్టార్లలో కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ధ్వజమెత్తారు. గురువారం తెలంగాణ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు సమన్వయకర్తగా నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సక్రమంగా ప్రారంభించలేదని, జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థ, భద్రతా చర్యల్లో విఫలమైందన్నారు. హైడ్రా చర్యల్లో భాగంగా ఎక్కడెక్కడ ఎవరెవరి ఆస్తులు కూల్చారు..సాధించిన ఫలితాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీగా ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతానికి పైగానే టికెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ–కార్ రేస్ అవకతవకలపై ఏసీబీ విచారణలో వెల్లడైన అంశాలను ప్రభుత్వం బయటపెట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా రూ. 1,000 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమని చెప్పారన్నారు. అయితే అందుకు పూర్తి విరుద్ధంగా ఓయూ ఉద్యోగులకు ఈసారి నెల జీతమే ఆలస్యంగా వచ్చిందన్నారు. జాబ్ కేలండర్ ప్రకటిస్తారు కానీ.. దానిని అమలు చేయడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలు జరిగితే కాంగ్రెస్ హయాంలో 'హోప్ బ్రేకేజ్'జరుగుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌లపై కాకుండా నాణ్యత, అవినీతి, నిర్వహణ తదితర అంశాలు ముడిపడి ఉన్నందున మొత్తం ప్రాజెక్టుపైనే సీబీఐ విచారణ జరిపించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. వందరోజుల్లో ఎన్నికల హామీలు అమలు చేస్తామని చెప్పి..రెండేళ్లు కావొస్తున్నా ఏమీ చేయకపోవడంతో ప్రజలు ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# రాజ్యాంగానికి కాపలాదారులం

న్యూఢిల్లీ: రాజ్యాంగానికి తాము కాపలాదారులమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. గవర్నర్లు విధులు నిర్వర్తించడంలో విఫలమైతే తాము నిశ్శబ్దంగా చూస్తూ కూర్చోవాలా? అని ప్రశ్నించింది. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల్లో ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియజేసే విషయంలో రాష్ట్రపతి/గవర్నర్లకు గడువు నిర్దేశించే అధికారం న్యాయస్థానాలకు ఉందా? అనే అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం తమ తీర్పును రిజర్వ్ చేసింది. ఈ వ్యవహారంపై 10 రోజులపాటు కొనసాగిన విచారణ గురువారం ముగిసింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, డీఎంకే ప్రభుత్వం మధ్య తలెత్తిన వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పార్లమెంట్ లేదా శాసనసభల నుంచి వచ్చిన బిల్లులపై రాష్ట్రపతి/గవర్నర్లు మూడు నెలల్లోగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ ఏడాది ఏప్రిల్ 8న తీర్పు వెలువరించింది. దీనిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సందేహాలు లేవనెత్తారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న రాష్ట్రపతి/గవర్నర్లకు గడువు విధించే అధికారం కోర్టులకు ఉందా? అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. కోర్టును ప్రశ్నించడానికి ఆర్టికల్ 143(1) కింద తనకున్న అధికారాలను వాడుకున్నారు. సుప్రీంకోర్టుకు మొత్తం 14 ప్రశ్నలు సంధించారు. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 200, 201 కింద రాష్ట్రపతి/గవర్నర్లకు ఉన్న అధికారాలపై అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆగస్టు 19వ తేదీన ప్రత్యేక విచారణ ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సీనియర్ లాయర్లు వాదించారు. రాష్ట్రపతి రిఫరెన్స్‌ను విపక్ష పాలిత తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, కర్ణాటక, తెలంగాణ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలు వ్యతిరేకించాయి. అసెంబ్లీలో ఆమోదించి పంపించిన బిల్లులపై రాష్ట్రపతి/గవర్నర్లు నిర్ణీత గడువులోగా సమ్మతి తెలియజేయడమో లేక వెనక్కి పంపించడమో జరగాల్సిందేనని పేర్కొన్నాయి. బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా దీర్ఘకాలం పెండింగ్‌లో పెట్టడం సరైంది కాదని స్పష్టంచేశాయి. రాష్ట్రపతి రిఫరెన్స్‌ను తిరస్కరించాలని ధర్మాసనాన్ని కోరాయి. కానీ, రాష్ట్రపతి అభ్యంతరాలను బీజేపీ పాలిత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, గోవా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సమర్థించాయి. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల తరఫున కె.కె.వేణుగోపాల్, కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు.

రాష్ట్రపతి అభ్యంతరాలను వ్యతిరేకించారు. ఏప్రిల్ 8న ఇచ్చిన తీర్పుతోపాటు గతంలో ఇచ్చిన తీర్పులను ప్రస్తావించారు. గడువు నిర్దేశించే అధికారం కోర్టులకు ఉందని తేల్చిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం.. వేర్వేరు వ్యవస్థలకు వేర్వేరు ప్రత్యేక అధికారాలు ఉంటాయని తుషార్ మెహతా గురువారం ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రపతి/గవర్నర్లకు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు ఇచ్చిందని, రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో అదొక భాగమని స్పష్టంచేశారు. గవర్నర్ల విచక్షణాధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవని పేర్కొన్నారు. వారికి టైమ్‌లైన్ విధించే అధికారం కోర్టులకు లేదని స్పష్టంచేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ గవాయ్ స్పందించారు. "రాజ్యాంగానికి మేము కాపలాదారులం. రాజ్యాంగం ప్రకారం వేర్వేరు వ్యవస్థలకు వేర్వేరు అధికారాలు ఉంటాయన్న విషయం నిజమే. న్యాయ వ్యవస్థ కూడా తనకున్న అధికారాలతో చురుగ్గా వ్యవహరిస్తోంది. అదేసమయంలో జ్యుడీయల్ టెర్రరిజం, అడ్వెంచరిజం ఉండాలని మేము చెప్పడం లేదు. కానీ, ప్రజాస్వామ్యంలో ఒక వ్యవస్థ సక్రమంగా విధులు నిర్వర్తించడంలో విఫలమైతే రాజ్యాంగ కాపలాదార్లు నిష్క్రియాత్మకంగా ఉండిపోవాలా? అధికారాలు ఉపయోగించుకోకుండా చూస్తూ కూర్చోవాలా?"అని ప్రశ్నించారు. దీనిపై తుషార్ మెహతా బదులిచ్చారు.





## బిజెపి నూతన రాష్ట్ర కార్యదర్శి గౌతమ్‌రావుకు అభినందన వెల్లువ

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన కమిటీలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డా.గౌతమ్ రావు సందర్భంగా బంజారాహిల్స్,సాగర్ సొసైటీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శులు బద్దం మహిపాల్ రెడ్డి ,బండారు విజయలక్ష్మి ,చీఫ్ అధికార ప్రతినిధిగా ఎన్ వి సుభాష్ ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి నాయకులతో కలిసి అభినందనలు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటస్వామి, నగర బిజెపి సీనియర్ నాయకులు కోయాడ నర్సింగ్ గౌడ్, పందిళ్ళ ప్రసాద్, నర్సింగ్ ముదిరాజ్, శివ, ప్రమోద్, అభిషేక్, అర్జున్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు (పీపుల్స్‌వార్) పార్టీ పట్ల ఆకర్షితుడైన బాలకృష్ణ.. హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే వదిలేసి పోరుబాట పట్టారు. కొంతకాలం రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) జంట నగరాల బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లారు. దళ సభ్యుడి నుంచి కేంద్ర కమిటీ సభ్యుడి వరకు ఎదిగారు.

**1993లో అరెస్టు.. 1999 వరకు జైల్లో..**

పీపుల్స్‌వార్ పార్టీ పనిలో భాగంగా అడవినుంచి బయటకు వచ్చిన బాలకృష్ణను అప్పటి యాంటీ నక్సల్స్ స్క్వాడ్ (ఏఎన్ఎస్) పోలీసులు 1993లో అరెస్టు చేశారు. పోలీసు డీఐజీ కేఎస్ వ్యాస్ హత్య, ఎమ్మెల్యే కిడ్నాప్‌లతో పాటు బెంగళూరు ఆయుధాల స్వాధీనం, కుట్ర కేసులలో ఆయన సుమారు ఆరేళ్ల పాటు ముషీరాబాద్ జైల్లోనే ఉన్నారు. 1999లో బెయిల్‌పై విడుదలైన ఐదు రోజులకే కుటుంబసభ్యులు ఎంత బతిమిలాడినా వినకుండా తిరిగి అడవిబాట పట్టారు. సుమారు 26 సంవత్సరాలు ఏవోబీలో వివిధ కేడర్‌లలో పని చేశారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల పోలీసులకు మోస్ట్‌వాంటెడ్‌గా మారారు. ఆయనపై మూడు రాష్ట్రాలతో పాటు ఎన్ఐఏ ప్రకటించిన దానితో కలిపి రూ. 2 కోట్ల రివార్డు ఉన్నట్లు సమాచారం. ఆపరేషన్ కగార్ పేరిట గత కొంతకాలంగా ప్రత్యేక పోలీసు బలగాలు అడవులను జల్లెడ పడుతున్న సంగతి తెలిసిందే. ఉద్యమ నిర్మాణంలో భాగంగా ఇతర నాయకులు, దళాలతో కలిసి బాలకృష్ణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో సంచరిస్తున్నట్లు కేంద్ర బలగాల నుంచి సమాచారం అందింది. ఈ మేరకు కూంబింగ్ చేపట్టగా ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది.

## దంచికొట్టిన వాన

వాతావరణశాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో ఉదయం ఎంతో ప్రశాంతంగా, ఆహ్లాదంగా కన్పించిన వాతావరణం మధ్యాహ్నం మూడు తర్వాత ఆకాశంలో ఒక్కసారిగా దట్టంగా మబ్బులు కమ్ముకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వర్షం కురిసింది. హయత్‌నగర్‌లో 11.2 సెం.మీ., డిఫెన్స్ కాలనీ కమాన్ వద్ద 10.2 సెం.మీ, వర్షపాతం నమోదైంది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపైకి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. రోడ్డుపై నాలుగు అడుగుల ఎత్తు మేర వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఎల్బీనగర్ నుంచి మెహిదీపట్నం వరకు ఉన్న ఇన్నర్ రింగ్‌రోడ్డు సహా ఇతర మార్గాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. వాగు దాటుతుండగా ఓ వ్యక్తి గల్లంతైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెంకలాన్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భుక్తంపల్లి మొగులప్ప(40) ఆవుల కాపరిగా పని చేస్తున్నాడు. గురువారం అతను ఊరి శివారులోని చెట్టినాడు సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో వృథాగా పడేసిన టార్పాలిన్, ప్లాస్టిక్ కవర్ల కోసం దిడ్డివాగు దాటి వెళ్లాడు. ఎగువ ప్రాంతంలో కరిసిన వర్షానికి వరద ఉధృతమైంది. అవతలి ఒడ్డున ఉన్న గ్రామస్తులు వద్దని వారిస్తున్నా వినకుండా కవర్ల మూటను నెత్తిపై పెట్టుకుని వాగు దాటుతూ కొట్టుకుపోయాడు. అతని భార్య లలితమ్మ, ఇద్దరు కొడుకులు అక్కడికి చేరుకుని కన్నీటిపర్యంతమయ్యారు. మొగులప్ప ఆచూకీ కోసం చేపట్టిన సహాయక చర్యలకు వర్షం ఆటంకం కలిగించింది. రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర సమీపంలో కొనసాగుతున్న ఉపరితల చక్రవాత ఆవర్తనం గురువారం కూడా కొనసాగింది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 4.5 కి.మీ. ఎత్తువరకు కొనసాగుతోంది. మరో ద్రోణి సబ్ హిమాలయన్ పశ్చిమబెంగాల్, సిక్కిం ప్రాంతం నుంచి జార?ండ్, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల రెండు రోజులపాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ వివరించింది. ప్రస్తుత నైరుతి సీజన్‌లో ఇప్పటివరకు సగటున 64.05 సెం.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా... 78.52 సెం.మీ. నమోదైంది.

## బిల్లులు వస్తున్నాయా?

మంత్రి హైదరా బాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ కాల్ సెంటర్, హెల్ప్‌డెస్క్, ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడారు. ముందుగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం లబ్ధిదారుతో మాట్లాడారు. 'బేస్‌మెంట్ వరకు మా ఇల్లు పూర్తయింది. కానీ ఇంకా బిల్లు రాలేదు'అని ఆమె చెప్పారు. దీనికి మంత్రి స్పందిస్తూ బేస్‌మెంట్ పూర్తయి ఎన్ని రోజులైంది, దాని ఫొటోలు అప్‌లోడ్ చేశారా అని అడిగారు. అప్పుడు అక్కడే ఆధార్ నంబర్‌తో అన్నీ పరిశీలించారు. రూ.లక్ష వచ్చే సోమవారం మీ బ్యాంక్ అకౌంట్‌లో పడతాయని పొంగులేటి చెప్పారు. మరో వ్యక్తి ఫోన్ చేసి గ్రేటర్ హైదరాబాద్‌లో ఎప్పుడు ఇళ్లు ఇస్తారని అడగ్గా, పొంగులేటి స్పందిస్తూ నగరంలో స్థల సమస్య ఉందని, త్వరలోనే పరిష్కారం కనుగొని అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ ఫోన్ 1800 599 5991 రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు.



## అందెలకి మహా లడ్డు ప్రసాదాన్ని అందించిన శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్ సభ్యులు

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11 :

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి మహాగణపతి యొక్క లడ్డూను వేలం పాటలో శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్ 3లక్షల 75 వేలకు దక్కించుకున్న సందర్భంగా గురువారం వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుని వారి నివాసంలో కలిసి మహా లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, మహంకాళి అమ్మవారి ఆలయ చైర్మన్ ఏనుగు సంజీవ రెడ్డి, ఏనుగు రఘుమా రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరవింద్ రెడ్డి, తోట మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బంగారి బాలకృష్ణ, అనిల్, గడ్డం రాఘవేందర్ రెడ్డి, సుమన్, కీసరి శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యూత్ అధ్యక్షులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు పుట్టినరోజున మొక్క నాటాలి..

### కమిషనర్ జి వెంకట్ రామ్ రెడ్డి...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11 : చౌటుప్పల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా (వడ్ల దాటి)ఊర చెరువు కట్టపై మొక్కలు నాటడం జరిగింది. ట్రినిటీ పాఠశాల విద్యార్థులు,మెప్మా విభాగం,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య,ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,టి ఎం సి కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్ కె రామ్, నారాయణ మూర్తి, బిల్ కలెక్టర్ బాలరాజు, భాస్కర్, మెప్మా ఆర్ పి లు,కాంట్రాక్టర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి,డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలి

## డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుడ్డేటి సుర్జీత్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11



హైదరాబాద్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో 12 వేల కోట్ల విలువైన మెఫీడ్రోల్ డ్రగ్స్ ను మహారాష్ట్ర పోలీసులు పట్టుకోవడం జరిగింది. గత కొంతకాలంగా చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ తయారు చేస్తూ దేశ విదేశాలకు తరలిస్తున్నారు. బొంబాయి బంగ్లాదేశ్ చెందిన యువతని అరెస్టు చేయడంతో మహారాష్ట్ర పోలీసులు ఆపరేషన్ నిర్వహించి రోజువారి కూలీలుగా అక్కడ పనిచేస్తున్నట్టు వెళ్లి దీని బట్ట బయలు చేయడం జరిగింది. ఆపరేషన్ నిర్వహించిన మహారాష్ట్ర పోలీసులను అభినందిస్తున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిఘా వ్యవస్థ పూర్తిగా డ్రగ్స్ అరికట్టడంలో విఫలం అయింది.అని ఈ ఘటన ద్వారా తెలుస్తుంది డివైఎఫ్ఐ గా గంజె డ్రస్సును అరికట్టాలని జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం కెమికల్ పరిశ్రమల పేరుతో డ్రగ్స్ తయారు చేస్తున పరిశ్రమల మీద దృష్టి పెట్టాలన్నారు.దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ తయారీ మూట తెలంగాణలో పట్టుబడడం అనేది భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది..



## ఓయూ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన అబ్దుల్ ఖదీర్ ఖాన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 11 ఉస్మానియా యూనివర్సిటీ ఎన్జీవోస్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ ఎంప్లాయిస్, ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అబ్దుల్ ఖదీర్ ఖాన్ ప్యానెల్ నామినేషన్ దాఖలు చేసింది. ఈ ప్యానల్ తరఫున అధ్యక్షుడిగా అబ్దుల్ ఖదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా బి. వెంకటేష్, ఉపాధ్యక్షులుగా సుధీర్ కుమార్, యాదగిరి, కార్యదర్శులుగా సుధాకర్, వసీమ్ అహ్మద్, నర్సింహ, కోశాధికారిగా నర్సింగ్ రావులు పోటీపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్లుగా వర్సిటీలో ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ చాన్స్ లర్లు మారినా భవిష్యత్తు మరింత అంధకారంలోకి పోతోందని వాపోయారు. సీపీఎస్ అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలు సైతం ఓయూలో అమలుకావడం లేదని దుయ్యబట్టారు. ఉద్యోగులకు న్యాయపరంగా రావాల్సిన హక్కులు నియంతృత్వ పాలనలో కోల్పోతున్నారని అన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. ఓయూలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేందుకు, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేందుకు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11

సెప్టెంబర్ 12వ తేదీన భువనగిరి పట్టణంలోని లింగభసవ గార్డెన్స్ లో జరిగే సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు సిపిఐ కార్యకర్తలు,శ్రేయోభిలాషులు, సురవరం అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. సిపిఐ చౌటుప్పల్ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సురవరం 2సార్లు ఎంపీ గా,సిపిఐ జాతీయ కార్యదర్శిగా చట్టసభలో,ప్రజాక్షేత్రంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని.పార్లమెంట్ లో అనేక చట్టాల రూపకల్పనలో సురవరం క్రియాశీలక పాత్ర వహించారని అన్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.జహంగీర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, ఏ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,



టంగుటూరు రాములు,కాకి పాండు,దాసరి అంజయ్య,బద్దుల సుధాకర్,నీళ్ల బిక్షపతి,సింగపంగ బుచ్చయ్య, కె.కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

### తమ్మినేని





మిర్యాలగూడ, సెప్టెంబర్ 11:- (వార్త మిర్రర్) నాటీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రనుబిజెపి వక్రీకరిస్తుందని, మతం రంగు పూసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సిపిఎం అగ్రనేతలను పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాలన్నారు. ఎంతోమంది ముస్లిం నాయకులు నాయకత్వం వహించి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. నాడు పీడిత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు. దేశ స్వతంత్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని ముస్లిం హిందువుల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండానే భవిష్యత్తు ప్రత్యామ్యామని తెలిపారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఎర్రజెండా వైపు చూస్తున్నాయని, భవిష్యత్తు ఎర్రజెండాకే ఉంటుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయితో పోరాటం స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. నాది అమరవీరుల వారసులుగా భవిష్యత్తు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ నెల 17న నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నల్గొండ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, గోవర్ధన, అరుణ, పులమ్మ,బాలాజీ, ముస్తఫా పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ దోపిడి దొంగను పట్టుకున్న పోలీసులు

### పట్టణంలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

### దేవరకొండ ఏఎస్పి పీ. మౌనిక




దేవరకొండ సెప్టెంబర్ 11 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వారి యొక్క నివాస గృహాలలో కాలనీలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దేవరకొండ ఏఎస్పి మౌనిక అన్నారు. దేవరకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దేవరకొండ ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో ఏప్రిల్ 22న రాపోతు రమేష్ ఇంట్లో 2.2 తులాల బంగారం ఆరు లక్షల నగదు దొంగిలించిన దొంగను గురువారం నాడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో దేవరకొండ పోలీసులు పట్టుకున్నారని ఆమె తెలిపారు. ఇట్టి దొంగతనంలో నిందితుడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కి చెందినపిట్ల గంగాధర్ (30) 2011 నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో దొంగ దానం చేస్తూ సుమారు 100 కేసులకు పైన ఉన్నాయని పోలీసు వారు తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీన రాపోతు రమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో వారి ఇంట్లో 6 లక్షల రూపాయల నగదు, 2.2 బంగారాన్ని దొంగిలించి అందులోని రెండు లక్షల 50 వేల రూపాయల నగదును పట్టణంలోని ఖిల్లా పార్క్ ప్రాంతంలో దాచి ఉంచగా ఆ నగదు కొరకు ఈ నెల 11వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుని పట్టుకోగా ఆ నిందితుడు తానే దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో బాధితుడు ఫిర్యాదు మేరకు గత ఐదు నెలలుగా ఈ కేసు విషయంలో దేవరకొండ సీఐ వెంకటరెడ్డి ఎస్సైలు నారాయణరెడ్డి, మౌనిక సతీష్అంజయ్య సింహాద్రి ఎస్కే చాంద్ పాషా లుఒక టీముగా ఏర్పడి ఈ కేసును చేదించినట్లు ఎస్పి పీ.మౌనిక తెలిపారు. ఈ కేసును ఎంతో చక్కగా చేదించిన సీఐఎస్సై కానిస్టేబుల్ అభినందించారు. అంతేకాకుండా పట్టణంలోని ప్రజలు శాంతిభద్రతల దృష్ట్యా ప్రతి ఒక్కరు వారు నివసించే గృహాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవే వారి ఇంటికి మూడో నిఘానేత్రంగా పనిచేస్తాయి అంటూ ఏఎస్పీ తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా భోగరాజు సత్యనారాయణ



దేవరకొండ సెప్టెంబర్ 11 వార్త మిర్రర్ : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం జాయింట్ సెక్రటరీ భోగరాజు సత్య నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 వ సంవత్సరం నుండి జాతీయ మానవ హక్కుల సంఘం లో జిల్లా స్థాయి నుండి పనిచేస్తూ ప్రస్తుతం జాతీయ స్థాయి కార్యదర్శి గా నల్గొండ జిల్లా డిండి (గుండ్లపల్లి) మండలం టి. గౌరారం గ్రామానికి చెందిన భోగరాజు సత్యనారాయణ ను నియమిస్తూ జాతీయస్థాయి ప్రెసిడెంట్ డాక్టర్ కె ఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారని వారు తెలిపారు.మానవ హక్కులు ప్రాథమిక మానవ అవసరాలను ప్రతిబింబించే విధంగా అవి ప్రాథమిక ప్రమాణాలను ఏర్పటు చేస్తాయని, అవి లేకుండా ప్రజలు గౌరవంగా జీవించలేరు అని మానవ హక్కులు సమానత్వం, గౌరవం, గౌరవం, స్వేచ్ఛ న్యాయం గురించి. వివక్షత నుండి స్వేచ్ఛ, జీవించే హక్కు, వాక్ స్వేచ్ఛ, వివాహం కుటుంబ హక్కు విద్య హక్కు మానవ హక్కులు అందరికీ సమానంగా, విశ్వవ్యాప్తంగా ఎప్పటికీ ఉంటాయి అని మానవ హక్కులు సార్వత్రికమైనవి, అందరికీ ఒకే విధంగా ఉంటాయని వారు తెలిపారు.

## దుర్గదేవీ ఉత్సవ కమిటి కిష్టంపేట నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో దుర్గాదేవి ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ముత్యాల శ్యాము సుందర్, ఉపాధ్యక్షులు ఆడెపు సురేష్, కార్యదర్శి గా ముత్యాల సతీష్, కోశాధికారిగా జనా గోపి, సహాయ కార్యదర్శిగా కందుల రమేష్, కార్యవర్గ సభ్యులు గా ఆడెపు వినోద్, చల్ల లక్ష్మినారాయణ, ఏలేటి మధు, కొమురెల్లి శరత్, ఆకుల వెంకటేష్, జోగినపెల్లి తిరుపతి గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు నేతలు, ప్రజలు అభినందించారు.

## మూటపెల్లి వంతెన మరమ్మత్తు పనులు ప్రారంభం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో ఇటీవల వరదల ఉధృతికి దెబ్బతిన్న తాళ్ల ఒర్రె వంతెన రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, అలాగే ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు వంతెన యొక్క శాశ్వత పరిష్కారం కొరకు తాళ్ల ఒర్రె హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులను శాంక్షన్ చేసే విధంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బెక్కం తిరుపతి, మంద రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, నారాయణ, రమణ, లింగారెడ్డి, రాజారెడ్డి, రాజకుమార్, రాజేందర్, దేవయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులు పంటల వివరాలు నమోదు చేయించాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11

రైతు సోదరులకు నమస్కారంఈ వానకాలం సీజన్ కి సంబంధించి పంటల వివరాలు నమోదు చేయటం జరుగుతుంది. ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రం లో సర్వే నంబర్ వారిగా ఎలాంటి పంటలు సాగు చేస్తున్నారో తప్పకుండా నమోదు చేయించుకోవాలి. పంటల నమోదు చేసుకుంటనే పంటలకు మద్దతు ధర రావటం జరుగుతుంది. వరి పంట కొనుగోలుకు, రైతు భరోసాకి కూడా లింక్ చేయటం జరుగుతుంది. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీలో ఉదయం 9.30 గంటలకు నమోదు చేయటం జరుగుతుంది. అల్లీపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ ఒక ప్రకటన లో తెలిపారు.




# ఇక మలేరియా మటాష్..

## హైదరాబాద్‌లో తొలి స్వదేశీ వ్యాక్సిన్ తయారీ..

యాడ్‌ఫాల్సీ వ్యాక్స్ అని పిలువబడే ఈ వ్యాక్సిన్ భారత దేశపు మొట్టమొదటి స్వదేశీ, రీకాంబినెంట్ మలేరియా వ్యాక్సిన్. సాంప్రదాయ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం ఫాల్సిపరంను గట్టిగా అడ్డుకుంటుంది. ఇది సంక్రమణ వ్యాప్తిని ఆపడంలో మరింత ప్రభావవంతంగా ఉంటుంది.మలేరియాపై పోరాటంలో కీలక అడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసేందుకు దశాబ్ద కాలంగా జరుగుతున్న ప్రయత్నం ఫలించనుంది. ఈ చారిత్రక కృషిలో ప్రధాన పాత్ర పోషిస్తోంది మన హైదరాబాద్ నగరం. హైదరాబాద్‌కు చెందిన రెండు ప్రముఖ వ్యాక్సిన్ కంపెనీలైన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ (%××ూ%), బయోలాజికల్ %జు% లిమిటెడ్.. ఈ వ్యాక్సిన్‌ను తయారు చేయడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) నుండి లైసెన్స్ పొందాయి. 'ఆడ్‌ఫాల్సీ వ్యాక్స్ అనే పేరుతో ఈ వ్యాక్సిన్ రూపొందించబడింది. ఇది సాధారణ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవిని బహుళ దశలలో అడ్డుకుంటుంది. పరాన్నజీవి కాలేయంలోకి ఆ తర్వాత రక్తప్రవాహంలోకి ప్రవేశించే ముందు దాడి చేసి, వ్యాధి వ్యాప్తిని నిరోధించడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.క్లినికల్ ట్రయల్స్ సక్సెస్:ఈ వ్యాక్సిన్ ఇప్పటికే కీలకమైన ప్రీ-క్లినికల్ ట్రయల్స్‌ను పూర్తి చేసుకుంది. జంతు నమూనాలు, ప్రయోగశాల అధ్యయనాలలో అద్భుతమైన సామర్థ్యాన్ని, భద్రతను ఇది నిరూపించుకుందని అధికారులు వెల్లడించారు. %×జవీ=% లైసెన్స్ ఇవ్వడంతో ఇప్పుడు కంపెనీలు ఈ టీకాను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడం, క్లినికల్ ట్రయల్స్ పూర్తి చేయడం, ఆపై సరఫరా చేయడం వంటి పనులు చేపడతాయి.వ్యాక్సిన్ ప్రత్యేకతలు:ఈ వ్యాక్సిన్ మలేరియా పరాన్నజీవి యొక్క బలహీనమైన లేదా చనిపోయిన వెర్షన్‌ను ఉపయోగించదు. బదులుగా ఇది ఒక ప్రత్యేకమైన రికాంబినెంట్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. జున్ను తయారీలో ఉపయోగించే బ్యాక్టీరియాలోకి మలేరియా పరాన్నజీవి నుండి ఒక చిన్న, హానిచేయని ప్రోటీన్‌ను చొప్పించి, ఆ ప్రోటీన్‌ను టీకాలో ఉపయోగిస్తారు. ఈ వ్యాక్సిన్ చాలా తక్కువ ధరలో అందుబాటులోకి వస్తుందని అంతా భావిస్తున్నారు. గది ఉష్ణోగ్రత వద్ద కూడా ఇది తొమ్మిది నెలలకు పైగా ప్రభావవంతంగా ఉంటుంది. ఇప్పటివరకు చేసిన పరీక్షలు ఒకే షాట్ దీర్ఘకాల రక్షణను అందిస్తుందని సూచిస్తున్నాయి. భారత్ మలేరియా రహిత దేశంగా మారడానికి ఈ స్వదేశీ వ్యాక్సిన్ ఒక బలమైన అస్త్రంగా నిలుస్తుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# రాత్రి బ్రష్ చేయకపోతే ఏమవుతుంది..?

## నోటికి-నిద్రకు ఉన్న లింక్ ఏంటో తెలిస్తే అవాక్కే..

పళ్లు తోముకోవడానికి - నిద్రకు సంబంధం ఉందనే విషయం మీకు తెలుసా..? అవును రాత్రిపూట బ్రష్ చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయి. ఉదయం కంటే రాత్రిపూట బ్రష్ చేసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది.చాలామందికి రాత్రి భోజనం చేశాక బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. కానీ అది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. మీ నిద్ర, మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపే కీలకమైన అంశం. పడుకునే ముందు దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది. మనం నిద్రపోతున్నప్పుడు నోటికి విశ్రాంతి దొరుకుతుందని అనుకుంటాం. కానీ అప్పుడే నోటి వాతావరణంలో పెద్ద మార్పులు చోటుచేసుకుంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట లాలాజలం ఉత్పత్తి దాదాపు సగానికి పడిపోతుంది. లాలాజలం అనేది నోటికి సహజమైన రక్షణ వ్యవస్థ లాంటిది. ఇది యాసిడ్స్‌ను అదుపులో ఉంచి, దంతాలపై ఉన్న ఎనామిల్‌ను రిపేర్ చేస్తుంది. లాలాజలం తగ్గడం వల్ల బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. ఇది దంతాలపై పాచి పేరుకుపోవడానికి, చిగుళ్లు బలహీనపడటానికి కారణమవుతుంది. రాత్రి సమయంలో మన శరీరం తనను తాను రిపేర్ చేసుకుంటుంది. కానీ నోట్లో బ్యాక్టీరియా యాక్టివిటీ ఎక్కువగా ఉంటే ఈ హీలింగ్ ప్రాసెస్ ఆగిపోయి, ఇన్‌ఫ్లమేషన్ మొదలవుతుంది అని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఉదయం బ్రష్ చేయకపోవడం కన్నా రాత్రి బ్రష్ చేయకపోవడం ఎక్కువ హానికరమని హెచ్చరిస్తున్నారు.నిద్ర సమస్యలు, నోటి ఆరోగ్యంసరైన నిద్ర లేకపోతే రోగనిరోధక శక్తి తగ్గి, చిగుళ్ల సమస్యలు పెరుగుతాయి. అదేవిధంగా పుచ్చిపోయిన పళ్లు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, లేదా నిద్రలో పళ్లు కొరుక్కోవడం వంటి సమస్యలు మీ నిద్ర నాణ్యతను దెబ్బతీస్తాయి. రాత్రిపూట మీ నోటిని పట్టించుకోకపోతే, అది మీ చిరునవ్వును, నిద్రను రెండింటినీ పాడు చేస్తుంది అని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు.ప్రశాంతమైన నిద్ర కోసం కొన్ని సూచనలు:భోజనం, స్నాక్స్: పడుకోవడానికి కనీసం 60-90 నిమిషాల ముందు ఏమీ తినకండి. రాత్రిపూట తినే ఆహారం బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతుంది.పూర్తి శుభ్రత: రోజూ రాత్రి బ్రష్ చేయడం, ఫ్లాసింగ్,

# ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులకు ప్రతిపక్షాల మద్దతు..

## నేడు ఆర్డీవో కు వినతి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11 : ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్, వలిగొండ, నారాయణపురం మండలాల రైతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి చేస్తున్న ఆందోళనలకు బిఆర్ఎస్ పార్టీ తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు తెలుపుతూ ఈనెల 12వ తేదీ శుక్రవారం చౌటుప్పల్ ఆర్డిఓ కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని పార్టీ శ్రేణులంతా ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం దగ్గరకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులకు సంఘీభావం తెలపడానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో పాటు వామపక్ష, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు వస్తున్నందున పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకట్ రెడ్డి కోరారు.

# వామ్మో.. ఈ 5 లక్షణాలు కనిపిస్తే మీ లివర్ షెడ్డుకు పోతున్నట్లే.. నిర్లక్ష్యం చేశారో ఇక అంతే


ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అలాంటి సమస్యల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఒకటి.. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. ఈ రోజుల్లో అందరికీ ఇది ఒక సాధారణ సమస్యగా మారుతోంది.. అయితే.. కానీ ఇది క్రమంగా తీవ్రమైన సమస్యగా మారుతోందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అలాంటి సమస్యల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఒకటి.. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. ఈ రోజుల్లో అందరికీ ఇది ఒక సాధారణ సమస్యగా మారుతోంది.. అయితే.. కానీ ఇది క్రమంగా తీవ్రమైన సమస్యగా మారుతోందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గతంలో ఈ వ్యాధి మద్యం సేవించేవారిలో ఎక్కువగా ఉండేది.. కానీ ఇప్పుడు మద్యం తాగకుండా కూడా ప్రజలు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%చీూఖీణ%) బారిన పడుతున్నారు. దీనికి అతిపెద్ద కారణం పేలవమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం, నిశ్చల జీవనశైలి, ఒత్తిడి.. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా, ప్రతి నాల్గవ వ్యక్తి ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారు..కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమైన వెంటనే.. కాలేయం కొన్ని సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది.. కానీ మనం ఆ సంకేతాలను తరచూ విస్మరిస్తాము. పరిస్థితి తీవ్రంగా మారినప్పుడు, లక్షణాలు కూడా తీవ్రంగా మారతాయి. ఆ తర్వాత రోగి వైద్యుడి వద్దకు వెళతాడు. అయితే, ఫ్యాటీ లివర్ లక్షణాలను ప్రారంభంలోనే గుర్తిస్తే.. చాలా సార్లు



వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. జీవనశైలి %-% ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేయడం ద్వారా, మీరు ప్రారంభంలోనే కొవ్వు కాలేయ సమస్యను అధిగమించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.సమస్య ఏమిటంటే.. ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణం.. ప్రజలు వాటిని తరచూ విస్మరిస్తారు. కానీ శరీరం క్రమంగా కాలేయం ప్రమాదంలో ఉందని సంకేతమిస్తుంది. ఈ సంకేతాలను సకాలంలో గుర్తించినట్లయితే.. వ్యాధి ముందుకు సాగకుండా నిరోధించవచ్చు. గ్రేటర్ నోయిడాలోని సర్వోదయ హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ అశోక్ కుమార్ ఫ్యాటీ లివర్ కు సంబంధించిన కొన్ని లక్షణాలను వివరించారు.. అవేంటో తెలుసుకుందాం.. ఎప్పుడూ బలహీనంగా.. అలసిపోయినట్లు అనిపించడం: మీరు ఎక్కువ పని చేయకుండానే తీవ్రంగా అలసిపోయి.. రోజంతా శక్తి లేకపోవడం అనిపిస్తే, ఇది కాలేయ రుగ్మతకు సంకేతం కావచ్చు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కారణంగా, శరీరం నిర్విషీకరణ ప్రక్రియ నెమ్మదిస్తుంది.. జీవక్రియ బలహీనపడుతుంది.. తరచూ మీరు అలసిపోయినట్లు అనిపిస్తుంది.కడుపులో కుడి వైపున బరువు లేదా తేలికపాటి నొప్పి: కాలేయం కడుపులో కుడి ఎగువ భాగంలో ఉంటుంది. మీకు అక్కడ తేలికపాటి నొప్పి, భారం లేదా ఒత్తిడి అనిపిస్తే.. అది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమై ఉండవచ్చు. తరచుగా ప్రజలు దీనిని గ్యాస్ లేదా అజీర్ణం అని భావించి విస్మరిస్తారు.బరువు పెరగడం -బొడ్డు చుట్టూ కొవ్వు: ఫ్యాటీ లివర్ తరచుగా ఊబకాయంతో సంబంధం కలిగి ఉంటుంది.. ముఖ్యంగా బొడ్డు కొవ్వు.. మీ నడుము రేఖ వేగంగా పెరుగుతుంటే లేదా మీ బొడ్డు ఉబ్బిపోతుంటే, అది మీ కాలేయంలో కొవ్వు పేరుకుపోతున్నదానికి సంకేతం కావచ్చు..చర్మం %-% కళ్ళ పసుపు రంగులోకి మారడం (తేలికపాటి కామెర్లు): ఈ లక్షణం తరువాతి దశలలో కనిపించినప్పటికీ, కొన్నిసార్లు ఫ్యాటీ లివర్ ప్రారంభ సంకేతాలలో కూడా చర్మం రంగు మారడం ప్రారంభమవుతుంది. కళ్ళలోని తెల్లసొన పసుపు రంగులోకి మారడం లేదా చర్మం పసుపులోకి మారడం, నీరసంగా ఉండటం కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఈ పరిస్థితిని కామెర్లు అంటారు. ఇది రక్తంలో బిలిరుబిన్ అనే పసుపు వర్ణద్రవ్యం పేరుకుపోవడం వల్ల వస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు బిలిరుబిన్‌ను ప్రాసెస్ చేయలేకపోయినప్పుడు లేదా రక్తంలో ఎర్ర రక్త కణాలు ఎక్కువగా విచ్ఛిన్నమైనప్పుడు ఇది సంభవిస్తుంది.ఆకలి లేకపోవడం %-% త్వరగా కడుపు నిండినట్లు అనిపించడం:

# ఉదయం నిద్ర లేవగానే అలా అనిపిస్తుందా..? ఇలా చేస్తే ప్రాబ్లమ్ సాల్వ్..

కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు కామన్‌గా మారాయి. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసే కొన్ని తప్పులు. ఈ సమస్య నుంచి మీరు ఎలా ఉపశమనం పొందవచ్చో ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఉదయం నిద్రలేవగానే కడుపు ఉబ్బరంగా, భారంగా అనిపిస్తుందా..? ఈ సమస్య మీకు మాత్రమే కాదు, చాలామందికి సర్వసాధారణంగా మారింది. ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. రాత్రిపూట భారీ భోజనం చేయడం వల్ల గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమంది ఈ సమస్యలకు మందులపై ఆధారపడతారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల సులభంగా ఉపశమనం పొందవచ్చు.గ్యాస్ ఎందుకు వస్తుంది?మన జీర్ణవ్యవస్థలో కార్బోహైడ్రేట్లు, చక్కెర, ఫైబర్ వంటి పదార్థాలు పూర్తిగా జీర్ణం కానప్పుడు, అవి పెద్ద ప్రేగులోకి చేరుకుంటాయి. అక్కడ ఉన్న బ్యాక్టీరియా వాటిని విచ్ఛిన్నం చేసేటప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇతర ఆరోగ్య సమస్యలు రావొచ్చు.గ్యాస్ సమస్యల నివారణకు 4 సులభమైన మార్గాలు:ఉదయం వేడినీరు: మీకు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వేడినీరు తాగండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, కడుపు తేలికపడటానికి సహాయపడుతుంది. కావాలంటే నిమ్మరసం కలిపి తాగితే శరీరం నుండి అదనపు సోడియం బయటకు వెళ్తుంది.తేలికైన ఆహారం: రాత్రిపూట భారీ భోజనం గ్యాస్, ఉబ్బరానికి ప్రధాన కారణం. కాబట్టి రాత్రి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తినడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల ఉదయం కడుపు తేలికగా ఉంటుంది.హెర్బల్ టీ : పుదీనా, అల్లం, మెంతులతో చేసిన టీ తాగడం వల్ల గ్యాస్ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పదార్థాలు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయి.ఉదర మసాజ్: కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కోసం సున్నితంగా ఉదర మసాజ్ చేసుకోవచ్చు. చేతితో వృత్తాకార కదలికలో బొడ్డు చుట్టూ మసాజ్ చేయడం వల్ల గ్యాస్



బయటకు వెళ్లి కడుపు తేలికగా అనిపిస్తుంది.ఈ సహజ పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, గ్యాస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు.

# రాగి పాత్రలోని నీళ్లు ఏ సీజన్‌లో తాగాలో తెలుసా? 98 శాతం మందికి తెలియదు..

డీహైడ్రేషన్ ఉన్నవారు నీళ్లు అధికంగా తాగాలని వైద్యులు ఎల్లప్పుడు చెబుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఉంటే, నీళ్లు తాగకుండా ఉండకూడదని హెచ్చరిస్తుంటారు. నిజానికి.. మానవ శరీరానికి నీళ్లు చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యానికి నీళ్లు ఎంత ముఖ్యమో, దానిని తాగడానికి ఉపయోగించే పాత్ర కూడా..ఆరోగ్యానికి నీరు చాలా అవసరం. అందుకే డీహైడ్రేషన్ ఉన్నవారు నీళ్లు అధికంగా తాగాలని వైద్యులు చెబుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఉంటే, నీళ్లు తాగకుండా ఉండకూడదని హెచ్చరిస్తుంటారు. నిజానికి.. మానవ శరీరానికి నీళ్లు చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యానికి నీళ్లు ఎంత ముఖ్యమో, దానిని తాగడానికి ఉపయోగించే పాత్ర కూడా అంతే ముఖ్యం. ఏ సీజన్‌లో, ఏ పాత్రలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..వేసవిలో కుండ నీళ్లువేసవికాలంలో చల్లగా ఉండటానికి చాలా మంది కుండనీళ్లు తాగడానికి ఇష్టపడతారు. చాలా మంది రిఫ్రిజిరేటెడ్ నీటిని ఉపయోగిస్తారు. కానీ ఇది శరీరానికి హానికరం. బదులుగా మట్టి కుండలో నీరు తాగడం మంచి ఎంపిక. ఇది నీటిని సహజంగా చల్లగా ఉంచుతుంది. ఇందులో ఉండే ఖనిజాలు నీటి నాణ్యతను పెంచుతాయి. ఉదయం గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల శరీరం నుంచి విష పదార్థాలను తొలగిస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది ముఖానికి సహజమైన మెరుపును కూడా తెస్తుంది.శీతాకాలంలో బంగారు నీటి కుండశీతాకాలంలో శరీరానికి వెచ్చదనం, రోగనిరోధక శక్తి అవసరం. ఈ సమయంలో బంగారు పాత్రలో నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.



బంగారు పాత్ర లేకపోతే, మరే ఇతర లోహ పాత్రలోనైనా నీరు తాగవచ్చు. కానీ బంగారంతో చేసిన పాత్రలో నీరైతే బెటర్. ధనికుల ఇళ్లల్లో ఇలాంటి వస్తువులు ఉంటాయి. సమాన్యులు సాధారణ బిందెలో నీళ్లు తాగవచ్చు. ఈ నీరు నిరాశ, నిద్రలేమి, ప్రతికూల ఆలోచనలను దూరం చేయడానికి సహాయపడుతుంది. ఇది దగ్గు, జలుబు, జ్వరం వంటి సీజనల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. కంటికి కునుకు కరువైతే రోగాలన్నీ క్యు కట్టేస్తాయ్! కాస్త చూస్కోండి వర్షాకాలంలో రాగి పాత్ర నీళు ,,వర్షాకాలంలో బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో రాగి పాత్ర నీళ్లు తాగడం



సురక్షితం, ఆరోగ్యకరమైనది. రాగి నీళ్లు శరీరం నుంచి హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. దీనికి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి. రాగి పాత్రలోని నీటిని రాత్రిపూట తాగడం వల్ల శరీరాన్ని విషపూరిత మూలకాల నుంచి రక్షిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాలానుగుణ వ్యాధుల నుంచి కూడా రక్షిస్తుంది.

# మీ వయస్సును బట్టి..

# మీరు ఎంత సేపు నిద్రపోవాలో ఇక్కడ తెలుసుకోండి

మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో మంచి నిద్ర కూడా అంతే ముఖ్యం. రాత్రి ఎంత హాయిగా పడుకుంటే నెక్స్ట్ డే అంత ఆహ్లాదకంగా ఉంటుంది. అలాగే మనం యాక్టీవ్‌గా కూడా ఉంటాం. ఒకవేళ రాత్రి నిద్ర సరిగ్గా లేకపోతే మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ దెబ్బతింటాయి. కాబట్టి ఏ వయస్సు వారు ఎంత సమయం నిద్రపోవాలి, ఆ నిద్ర వాళ్ల ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనేది ఇక్కడ తెలుసుకుందాం.సాధారణంగా ఒక యువకుడు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని చెబుతారు. అయితే ఒక్కో ఏజ్ గ్రూప్ వారికి ఒక్కో నిద్ర షెడ్యూల్ ఉంటుందనే విషయం మీకు తెలుసా? అవును మన వయస్సును బట్టి మనకు ఎంత నిద్ర అవసరమో వైద్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం.. మూడు నెలల లోపు నవజాత శిశువులు 14 నుండి 17 గంటలు నిద్రపోతావాలి. లేదంటే వారి ఆరోగ్యంపై నిద్ర ప్రభావితం పడుతుంది. అలాగే నాలుగు నుండి 11 నెలల వయస్సు గల పిల్లలు 12 నుండి 15 గంటలు పాటు నిద్రపోవాలి. దీన్ని తగ్గించడం మంచిది కాదు. ఒకటి నుండి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజూ 11 నుండి 14 గంటలు నిద్ర అవసరం.మూడు నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు 10 నుండి 13 గంటలు నిద్రపోవాలి. ఈ వయస్సులో పిల్లలు చాలా నేర్చుకుంటారు. అర్థం చేసుకుంటారు, కాబట్టి వీళ్లకు విశ్రాంతి తప్పనిసరి. ఆరు నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ప్రతిరోజూ తొమ్మిది నుండి 12 గంటలు నిద్రపోవాలి. వారు పాఠశాలకు వెళ్లే పిల్లలు కాబట్టి, వారికి అవసరమైన నిద్ర వచ్చేలా చూసుకోవడం చాలా ముఖ్యం.ఇవి కూడా చదవండి: నగరవాసులకు గుడ్ న్యూస్.. ఇకపై వాట్సాప్‌లోనూ %+ఎవీజ% సేవలు!13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ఎనిమిది నుంచి పది గంటలు నిద్రపోవాలి. టీనేజర్లుగా వారి శరీరాలు, మనస్సులు గణనీయమైన మార్పులకు గురవుతున్న సమయం ఇది. కాబట్టి, ఈ దశలో వారికి మితమైన విశ్రాంతి అవసరం. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. వీరు సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.ఇవి కూడా



చదవండి: మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటున్నారా?.. ఈ ఫుడ్స్ జోలికి అస్సలు వెళ్లకండి!61 ఏళ్లు పైబడిన వారు రోజుకు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలి. వృద్ధులు తక్కువ నిద్రపోయే అవకాశం ఉంది. అయితే, ఇతర ఆరోగ్య సమస్యలు, అనారోగ్యాలను దూరంగా ఉంచడానికి, మీరు తగినంత నిద్ర పొందుతున్నారని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.